# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 161 పేజీలు - 8 సోమవారం 05 మే 2025


## భారత్ సమాచారాన్ని పాక్‌కు చేరవేత.. ఇద్దరు గూఢచారుల అరెస్ట్



**తొలి అక్షరం/పంజాబ్ మే 04:** భారత ఆర్మీకి సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్తాన్ కు చేరవేస్తున్న ఇద్దరు పాక్ గూఢచారులను పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం అమృత్ సర్ లో స్థానిక పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు గూఢచారులను పాలక్ షేర్ మాసీ, సూరజ్ మాసీలుగా పోలీసులు గుర్తించారు. పాక్ ఇంటెలిజెన్స్ తో పాలక్ షేర్ మాసీ, సూరజ్ మాసీకి సంబంధాలు ఉన్నట్లు సమాచారం. దీంతో ఇద్దరు గూఢచారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారి వద్ద భారత బలగాలకు సంబందంచిన డాటా, ఫోటోలు ఉన్నట్లు తెలుస్తోంది.

## భారత్-పాకిస్థాన్

### - ఎయిర్ చీఫ్ మార్షల్‌తో ప్రధాని భేటీ

# ఉద్రిక్తతలు..

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 04:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌తో ప్రధాని భేటీ అయ్యారు.ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్



కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది.తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తాయని తెలిపారు.గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

## పాకిస్థాన్‌కు నీళ్ల బంద్ అమలు

### - బగ్లీహార్, కిషన్‌గంగా డ్యాం జలాల కుదింపు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 04:** పాకిస్థాన్‌కు నదీ జలాల పంపిణీ నిలిపివేత విషయంలో భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పహల్గాం ఉగ్ర దాడుల తరువాత భారతదేశం సింధు జలాల ఒప్పందం రద్దు చేసుకుంది. ఇందులో భాగంగా ఇప్పుడు బగ్లీహార్ డ్యాంలోకి నీటి మట్టాన్ని తగ్గించింది. చినాబ్ నదీపై ఈ ఆనకట్ట నెలకొని ఉంది. తరువాతి క్రమంలో జీలం నదిపై ఉండే కిషన్‌గంగా డ్యామ్ వద్ద కూడా నీటి మట్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటారని అధికారులు ఆదివారం తెలిపారు.బగ్లీహార్ డ్యాం వెంబడి ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టులకు నీటి సరఫరా నియంత్రణ అంతా భారత్ చేతిలోనే ఉంటు ంది. ఈ డ్యాం , దీనితో పాటు కిషన్‌గంగా డ్యామ్ హక్కులపై చిరకాలంగా భారత్ పాకిస్థాన్ మధ్య వివాదం రగులుతోంది. గతంలో దీనికి సంబం ధించి పాకిస్థాన్ ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వాన్ని కోరిం ది. ఇక కిషన్ గంగా డ్యామ్ విషయంలో కూడా చట్టపరమైన చిక్కులు తలెత్తాయి. నీలం నది, దీని ఉపనది జీలం ప్రవాహాలపై ఈ డ్యామ్ ప్రభావం చూపు తుంది. చట్టపరమైన , దౌత్యపరమైన స్రూటిని అవసరం అని అంతర్జాతీయ సంస్థలకు పాకిస్థాన్ విజ్ఞప్తి చేసింది.

## పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

- 1984లో సిక్కులపై దాడుల ఉదంతం
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ వెల్లడి
- ఇప్పుడు సిక్కు సమాజంతో సయోధ్య

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 04:** గతంలో వివిధ దశల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలతో తనకు సంబంధం లేదని పార్టీ నేత , ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. తప్పులు దొర్లాయి. తాను ఇవి జరిగినప్పుడు ఏ హోదాలోనూ పార్టీలో లేనని, అయితే పార్టీ నేతగా ఇప్పుడు ఈ తప్పిదాలకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన చెప్పారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం సిక్కులపై జరిగిన దాడుల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అప్పటి ఉదంతం తరువాత కాంగ్రెస్ పార్టీకి సిక్కు సమాజానికి మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. జరిగింది



తప్పేనని రాహుల్ దాదాపుగా చెంపలేసుకున్నంత పనిచేశారు.గత నెల చివరిలో అమెరికాలోని బ్రౌన్ యూనివర్శిటీ సంబంధిత వాట్సన్ విభాగం ఆధ్వర్యంలో

వివరాలు 2లో



## ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:** రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల మేర రీయింబర్స్‌మెట్ బకాయిలు ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకొనే దుస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/కోదాడ,మే 04:** రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారుకోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,

వివరాలు 2లో



### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

## కన్నుమూత

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విశాఖపట్నంకు చెందిన గిరిజా ప్రియదర్శిని.. 1995లో

వివరాలు 2లో

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్

### - బండి సంజయ్



**తొలి అక్షరం/కరీంనగర్,మే 04:** మనుషులను నిర్దాక్షిణ్యంగా చంపే మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా లోని కొత్తపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులతో మాటల్లేవు మాట్లాడుకోవడాలు లేవన్నారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టు కున్నోళ్లతో చర్చలు ఉండవన్నారు.

వివరాలు 2లో

## ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధం: మంత్రి పొన్నం




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:** ఆర్టీసి కార్మకులు సమ్మెకు పిలుపు నివ్వడంతో వారితో తెలంగాణ ప్రభుత్వం చర్చలకు సిద్ధమైంది. ఈ క్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యంపైనే ఆర్టీసీ నడుస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి కార్మికులు సహకరించాలని కోరారు. 5, 6 తేదీల్లో ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి తెలిపారు. పదేళ్లుగా ఆర్టీసి నిర్వీర్యమైందని.. ఆర్టీసి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఇలాంటి సమయం లో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దని మంత్రి పొన్నం అర్టీసి

వివరాలు 2లో

## ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోతే.. పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సిఎం, ఇతర మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధం: మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులను కోరారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. విశాఖ న్యాయస్థానంలో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో జిల్లా అడిషనల్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేళ్లు, విజయనగరం మొదటి అదనపు జడ్జిగా, నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పని చేశారు.2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్‌గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పని చేసిన ఆమె ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చిఫ్ జడ్జిగా, రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర హై కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. గిరిజా ప్రియదర్శిని మృతిపట్ల తోటి జడ్జిలు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలి: సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:** భద్రతాదళాల దాడులతో కర్రెగుట్టల్లోని ఆదివాసీలు బయటకు రావడం లేదని మంత్రి సీతక్క తెలిపారు. ఆపరేషన్ కగార్ పై సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అడవుల్లోకి వెళ్లొద్దని చెప్పడంతో ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలని సూచించారు. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక రాజకీయ సమస్యగా పరిగణించాలని సీతక్క పేర్కొన్నారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ కవిత %-% అనిల్ దంపతులు ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.



## పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

సిక్కుసోదరులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సంబంధిత ఇష్టాగోష్టి వీడియో యూట్యూబ్‌లో విడుదల అయింది.పార్టీకి ఘన చరిత్ర ఉంది అయితే జరిగిన తప్పులకు ఇప్పుడు బాధ్యత వహించడం కూడా తనకు సంతోషం కల్గిస్తోందని వివరించారు. కేవలం సారీ చెప్పడం కాదు, ఇకపై ఇటువంటివి జరగకుండా చూడ టం తన కర్తవ్యం అన్నారు. ఇప్పుడు సిక్కు సామా జిక వర్గంతో కాంగ్రెస్ సయోధ్యకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? అని సిక్కు సోదరుడు ఒక్కరు రాహుల్‌ను ఈ సందర్భంగా నిలదీశారు.పార్టీకి సంబంధించి 1984 ఘటనలు మాయని మచ్చలే అని అంగీకరిస్తున్నారా? అని కూడా ప్రశ్నించారు. దీనికి రాహుల్ అవునని వినయంగా బదులిచ్చారు. తలపాగాల విషయం, సిక్కుల ఇతర సమస్యల గురించి కూడా చర్చాగోష్టిలో ప్రస్తావన వచ్చింది. సిక్కులు కానీ ఇతర మతస్థులు కానీ తమ మతాచారాల పాటింపు విషయంలో ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఉండాలి.ఈ విధంగా చేయాల్సిన గురుతర బాధ్యత అధికార యంత్రాంగం , శాసించే పాలక పక్షంపై ఉంటుందని రాహుల్ స్పష్టం చేశారు. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. తనకు సంబంధించి తమ పార్టీ ద్వారా అనూహ్య పరిస్థితుల్లో జరిగిన తప్పిదాలపై బాధ్యత తీసుకోవడం, ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూడటం అని రాహుల్ బదులిచ్చారు. తాను పలుసార్లు సిక్కుల పవిత్ర మత స్థలి అమృత్‌సర్ స్వర్ణ దేవాలయానికి వెళ్లానని, అక్కడి పెద్దల ఆశీస్సులు తీసుకున్నానని వారితో ఇప్పుడు తనకు పార్టీకి సాదర సహోదర బంధం ఉందని వెల్లడించారు.

## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.**కళ్యాణాలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ...**కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పదుతున్నానని ఆయన అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు.

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మావోయి స్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్ అన్నారు. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులన్నారు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. **కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం..** దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. దీనిపై కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారన్నారు.**కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు..**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోందన్నారు. దొడ్డి దారిన అసత్యపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.4000 పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందించాలన్నారు. రైతు భరోసా రూ.15వేలకు పెంచాలి. హామీల అమలు కోసం బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.**పాస్ పోర్టు లేని విదేశీయులను పంపిస్తున్నాం..** పాస్ పోర్టు లేని రోహింగ్యాలను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. పాకిస్తానీలు వారి దేశం వెళ్లేందుకు సమయం ఇచ్చామన్నారు.**కాళేశ్వరంపై నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు..** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పిదాలు జరిగాయని నివేదిక వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. పరస్పరం సహకారం అందించుకోవడం వారికి అలవాటు. ప్రజల పక్షాన పోరాడేది ఒక్క బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు.

## భారత్ పై దాడి చేయాలంటే... వంద సార్లు ఆలోచించేలా చర్యలుండాలి : అసదుద్దీన్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:**భారత్‌పై దాడి చేయాలంటే వంద సార్లు ఆలోచించేలా పాకిస్థాన్‌పై చర్యలుండాలని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బీహార్ పర్యటనలో ఉన్న అసదుద్దీన్ ఆదివారం ఈస్ట్ చంపారన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన అసదుద్దీన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినందుకు పాక్ పై భారత్ దీటుగా సమాధానం ఇవ్వాలని, ఈ విషయంలో ప్రధాని మోడీ గట్టి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉగ్రదాడిపై పాక్ సిగ్గులేకుండా ఆధారాలు అడుగుతోందని, గతంలో వైమానిక దళ స్థావరంపై దాడి చేసినప్పుడు ఆధారాలు చూపిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పాకిస్థాన్ తన దేశం నుంచి ఉగ్రవాదులు వచ్చి భారత ప్రజలను చంపుతారని ఎప్పటికీ అంగీకరించదని, భారత్ ను శాంతియుతంగా జీవించనివ్వదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పహల్గాం ఉగ్రదాడి విషయంలో




రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ఉగ్రదాడిలో తన భర్త ప్రాణాలు కోల్పోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి హిందూ-ముస్లిం విషాన్ని వ్యాప్తి చేసేవారికి చక్కని సందేశం ఇచ్చారని తెలిపారు. ఆమె తన భర్తను కోల్పోయానని, కాని ముస్లింలు, కాశ్మీరీలపై హింసను కోరుకోవడం లేదని చెప్పిందని అన్నారు. ఆమె మాటలు భారత ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడం కోసం ద్వేషాన్ని కాదు, ప్రేమ, శాంతిని పెంపొందించాలని సూచించారు. భారత్ లో విషాన్ని వ్యాప్తి చేస్తున్న వారు పాకిస్థాన్ ముఖాల్లో చిరునవ్వులు తెస్తున్నారని గుర్తుంచుకోవాలని, ఆ క్రూరమైన వ్యక్తుల ముఖాల్లో చిరునవ్వులు తుడిచేయాలని తాను కోరుకుంటున్నట్లు ఓవైసీ అన్నారు.

## కాలనాగులా కాటేస్తున్న కాంగ్రెస్ : వై సతీష్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 04:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తెలంగాణ రెయిజింగ్ అంటూ పబ్లిసిటీ చేసుకుంటూ రాష్ట్రాన్ని మాత్రం తిరోగమన దిశలో తీసుకెళ్తున్నారు అని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ వినియోగం ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతూ పోతుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో అలాగే పెరుగుతూ పోయింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. విద్యుత్ వినియోగం నానాటికి తగ్గుతూ పోతోంది. 2024తో పోలిసతే 2025లో భారీగా విద్యుత్ వినియోగం తగ్గింది. 2024 మే 1న 10,879 మెగావాట్ల వినియోగం జరిగితే 2025 మే 1 న 9,811 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే 1068 మెగావాట్లు తగ్గింది అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు.ఇక గతేడాది మే 2 న 10,218 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే ఈ ఏడాది అది 9877 మెగావాట్లకు పడిపోయింది. అంటే 341 మెగావాట్లు తగ్గం. గతేడాది మే 3న 9,290 మెగవాట్ల విద్యుత్ వినియోగించగా.. ఈ సారి అది 8510 మెగవాట్లకు పడిపోయింది. అంటే 780 మెగావాట్లు తగ్గింది. ఇలా రోజు రోజుకు విద్యుత్ వినియోగం తగ్గుతూ పోతోంది. కాంగ్రెస్ విధానాలతో కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తితో ఉన్న కంపెనీలు కూడా మనుగడ సాగించే పరిస్థితి లేకుండా పోయింది. కరెంటు కోతలు మొదలయ్యాయి. నిర్మాణ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్‌తో సహా నిర్మాణ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే రియల్టర్లు వాటిని కొనాలంటే ప్రజలు బయపడే పరిస్థితి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుసంక్షేమ పథకాలను బందుపెట్టి.. వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసింది. దీంతో మళ్లీ పొలాలు బీడుబారుతున్నాయి సతీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ వైపు కాంగ్రెస్ నాయకులేమో తెలంగాణ రెయిజింగ్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం తెలంగాణ ఫాలింగ్ అని.. తెలంగాణ కుప్పకూలుతోందని స్పష్టం చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రాన్ని ఇలా తిరోగమన దిశలోకి తీసుకెళుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ.. ప్రతీదానికి బీఆర్ఎస్ ను బూచిగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. కానీ కాంగ్రెస్ తప్పులు లెక్కలతో సహా కనిపిస్తున్నాయి. తెలంగాణ తిరోగమనంలోకి వెళ్లిపోతోందని.. మళ్లీ సమైక్య రాష్ట్రంలో చూసిన చిమ్మచీకటి రోజులు రావడానికి ఎన్నో రోజులు పట్టేలా లేదనేది కూడా అర్థమవుతోంది. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు.. కాంగ్రెస్ అంటేనే కన్నీళ్లు.. కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనేది మరోసారి రుజువు అవుతోంది. వీటన్నింటికి ప్రజలు తప్పకుండా సమాధానం చెబుతారు. కాలనాగులా తెలంగాణను కాటేస్తున్నా కాంగ్రెస్ తలమీద కొట్టి పాతాళంలో పాతిపెట్టే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయని సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు.



# కిరాణా వర్తక వాణిజ్య వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

● అధ్యక్షుడిగా సోమరత్నశేఖర్ గెలుపు




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:** మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక కిరాణా వర్తక సంఘ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా కర్లపాటి హరి కేశ జనార్ధన్, పెనుగొండ సదా, లింకలపల్లి శ్రీనివాస్, సోమరత్నశేఖర్ పోటీలో నిలువగా మొత్తం 150 ఓట్లకు 54 ఓట్లు సాధించి అఖండ మెజార్టీతో అధ్యక్ష పదవి కైవసం చేసుకున్నారు, ప్రధాన కార్యదర్శి ఎన్నికలలో కొండ్ల బద్రీనాథ్, పెనుగొండ నవీన్ కుమార్, గర్రెపల్లి ఉపేందర్ బరిలో నిలువగా కొండ్ల బద్రీనాథ్ అనూహ్య రీతిలో గెలుపొందడం జరిగింది. కోశాధికారి పదవికి గుండా మధుకర్ రెడ్డి, చిత్రాల రవి పోటీలో నిలువగా మధుకర్ రెడ్డి ఘన విజయం సాధించినట్లు ఎన్నికల కమిటీ సభ్యులు ఓలం విద్యాసాగర్, కర్లపాటి నారాయణమూర్తి, కొండ్లె సూరయ్య, సురేష్ ఎన్నికల నిర్వాహకులుగా వ్యవహరించగా తుది ఫలితాలను వెల్లడించి మాట్లాడుతూ కిరాణా వర్తక సంఘ వెల్ఫేర్ అసోసియేషన్కు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడి ఐక్యతకు కృషి చేయాలని హితో పలికారు నూతనంగా అధ్యక్షుడిగా గెలుపొందిన సోమ రత్న శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొండ్ల బద్రీనాథ్ కోశాధికారిగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఎన్నికల్లో అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు వెల్ఫేర్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తామని అసోసియేషన్లో ఎటువంటి లోపాలు జరగకుండా క్రమశిక్షణతో నిధులతో అందరి నిర్ణయాలకు కట్టుబడుతూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు ఎన్నికలలో విజేతలు అయిన నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులను వర్తక సంఘ ఎన్నికల కమిటీ మరియు పలువురు వ్యాపారవేత్తలు శ్రేయోభిలాషులు స్నేహితులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆనందంతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ పక్షాన ఎస్ఎస్సి ర్యాంకర్స్‌కు సన్మానాలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:** ఆదివారము మే 4 2025 న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో మహబూబాబాద్ మండలంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి, 2025 మార్చి లో జరిగిన ఎస్ ఎస్ సి పరీక్షా ఫలితాలలో ఆ యా పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులను, అదేవిధంగా జిల్లాలోని అత్యధిక మార్కులు సాధించిన గూడూరు మండలం జడ్పీహెచ్ఎస్ తీగల వేణి విద్యార్థిని బాదావత్ పరమేశ్వరిని ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ పరీక్షల అడిషనల్ కమిషనర్ మందుల శ్రీరాములు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలోనే ఎస్ ఎస్ సి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించడానికి కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి జిల్లాలో నిర్వహించిన అన్ని పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు , అంతేకాకుండా మన జిల్లా మొదటి స్థానంలో నిలవడానికి సబ్జెక్టు ఉపాధ్యాయుల యొక్క కృషి అమోఘం, అపూర్వం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదివారం కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొందుతున్న ఈ సన్మానము వారి జీవితంలో మరింతగా పట్టుదలతో చదివి పై స్థాయికి వెళ్ళటానికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. మైస శ్రీనివాస్ సహకారంతో వివిధ జిల్లాలోని వివిధ గురుకుల పాఠశాలకు స్టడీ మెటీరియల్ అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.మండల, జిల్లా స్థాయిలో ప్రథములుగా నిలిచిన కంబాలపల్లి, తీగలవేణి ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు గుడ్ ఫ్రెండ్స్ నగదు పురస్కారాని అందించారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాసులు, కోశాధికారి సోమ విష్ణువర్ధన్ ,మేడ వెంకటేశ్వర్లు మధుసూదన్ రెడ్డి, తోడేటి వెంకన్న ,వెంకటేశ్వర్లు, సాగర్, నరేష్, దేవ్ సింగ్, బూర్ల ప్రభాకర్, కిషన్, రమేష్, గాంతి దేవేందర్ రెడ్డి, రామకృష్ణ, సాంబయ్య, వేముల రవీందర్ ,రవీందర్, కిషన్, రామకృష్ణ ,సంద వెంకన్న , నరసింహ రావు వివిధ పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, 13 పాఠశాలల నుండి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం: ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనటములో మొత్తం విఫలమైనట్లు కనబడుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో అసలు కొనుగోలు కేంద్రాలు ఐకెపి సెంటర్లు తెరవనే లేదు. గన్నీ బ్యాగులు కొనలేదు. ఇవాళ సకాలంలో వడ్లు కొనక పోవడంతో అకాల వర్షం వచ్చి అన్నదాతలు అంత ఆగమై పోయినటువంటి పరిస్థితిని ఇవ్వాల చూస్తే అన్నదాత కంట్లో కన్నీళ్లే తప్ప ఇవాళ ఏమి ఆవుపడతా లేవు. ఈ ప్రభుత్వానికి అవుపడతాలేవా అని ప్రశ్నిస్తున్నాను. ఇవాళ ఒక క్వింటాలు ధాన్యం మీద 5కిలోలు తరుగు మీద తీస్తా ఉన్నారు. అదికూడా రేటు ప్రైవేటు వారికైతే 1850 రూపాయలు మధ్య దళారీలు కొనుగోలు చేస్తున్నారు. ఇది ప్రభుత్వం చేస్తున్న కుట్రని చెప్పి నేను ఈ సందర్భంగా రైతులందరికీ గుర్తు చేస్తున్నా. టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రతి ఒక్క దగ్గరికి తిరుగుతాం. రైతులకు తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనకుంటే కచ్చితంగా మెడలు వంచైన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల వద్దకు పోయి తడిసిన ధాన్యంతో పాటు మొలకెత్తిన ధాన్యాన్ని కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా దాన్యం కొనాలని చెప్పి నేను ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం

● పాల్గొన్న ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ● కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది: ఎమ్మెల్యే డా మురళీ నాయక్




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:** మహబూబాబాద్ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాల పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ,కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు.నాయకులైనా,కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూడదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో,కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా, నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ రెడ్డి, పీసీసీ అబ్జర్వర్ రవళి రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ తరపున సువర్ణపు మహేందర్ సన్మానం




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:** తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన,, డాక్టర్ ,,సువర్ణపు ,,మహేందర్ సన్మానించడం జరిగింది. 16 సంవత్సరాలుగా భారత వాయుసేన లో పనిచేస్తూ భారత ప్రభుత్వం ద్వారా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఆదివారం ఢిల్లీ నుండి మహబూబాబాద్ కొచ్చిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్రపటంతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తప్పట్ల వీరన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని సత్కరించి మాట్లాడుతు దేశ సేవకు అంకితమైన అతి చిన్న వయసులో 18 సంవత్సరాల వయస్సు నుండి దేశ శేవకితమైన చాలా గర్వంగా ఉంది.అని వీరన్న అన్నారు సువర్ణపు మహేందర్ మాట్లాడుతూ ఈ 16 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎన్నో ఎత్తు ఫలాలను చూశానని ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎన్ని అవార్డులు వచ్చినా నేను రిజర్వేషన్ కోటాలు ఉద్యోగాలు సంపాదించి తన కుటుంబాలను పోషించుకోవడమే కాకుండా గవర్నమెంట్ ఉద్యోగాలు చేస్తూ స్థిరపడిన వారికి మీ యొక్క రిజర్వేషన్ ఫలాలు ఇతరులకు అందాలంటే ఉద్యోగం వచ్చిన ప్రతి ఒక్కరు తమ రిజర్వేషన్ను వదులుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే అంబేద్కర్ కన్న కలలు సమ న్యాయసిద్ధాంతం అమలు చేసినట్టు అవుతుందని రిజర్వేషన్ కోటాలో ఉద్యోగం పొందిన ప్రతి దళితుడు ప్రతి ఎస్సీ,ఎస్టీ,బీసీ వెంటనే రిజర్వేషన్ ఫలాలు నెక్స్ట్ జనరేషన్ కు వదులుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే వెనుకబడ్డ వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందరికి అందాలి.ఈ దేశంలో సుఖసంతోషాలతో ఉంటారని కొనియాడారు , తెలంగాణ , టీఎంజేయు తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ నుండి సంఘ శ్రీనివాస్ అధ్యక్షులు మాట్లాడుతూ సువర్ణపు మహేందర్ మహబూబాబాద్ జిల్లా ప్రాంతానికి ఎంతో గర్వకారణం ఆదర్శం ఉత్తమమైన ఆఫీసు అన్నారు. వారు ఇలాంటి అవార్డు ఇంకెన్నో పొందాలని ఈ ప్రాంతానికి ఒక మంచి డెడికేటెడ్ ఆఫీసర్గా దేశ సేవకు అంకితమైన మహేందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం వీరన్న, మందుల సామెల్, ఏడో వార్డుకౌన్సిలర్ జగన్, కుక్క ముడి నాగరాజు, వేల్పుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దొతి (ఫంక్షన్) కట్టించిన చిన్నారులను ఆశీర్వదించిన బొడ్డుపల్లి

● మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత దంపతులు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:**హైదరాబాద్ నేరేడుమెట్ కి చెందిన రైల్వే రేటర్డ్ అధికారి రాధారపు వీరభద్రరావు, లక్ష్మీ కుమారుడు భరత్ సుస్మిత దంపతుల కుమారులు చిరంజీవులు విక్రమ్ స్థితఘ్న, రుద్ర ఆగస్త్య లకు పంచెలు కట్టించే వేడుక మౌలాలి రైల్వే ఏసి ఫంక్షన్ హాల్ లో జరగగా వేడుకకు హాజరై చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించిన బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత దంపతులు, బొడ్డుపల్లి రమేష్ సునీత దంపతులు, బొడ్డుపల్లి మధుబాబు, హేమశ్రీ దంపతులు పిల్లలు బొడ్డుపల్లి ధీరజ్ సుహాస్, మెహర్ సుహాస్, కృతి సుహాని,పాక్షలిక సుహాని, బొడ్డుపల్లి సన్మిత్ రామ్, సుహాష్ అందరూ కుటుంబం కలిసి పాల్గొన్నారు.



# భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:** ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో "భగీరథ మహర్షి" జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిబ్బంది శ్రీనివాస్, సాగర, ఉప్పర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే 4:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆద్య డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మోటకొండూర్ మండల పరిధిలో గల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కె శ్రీకర్,హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** పదవ తరగతి ఫలితాల్లో శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు భువనగిరి పట్టణంలో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర యాదయ్య తెలిపారు. ఆదివారం రోజు జరిగిన అభినందన కార్యక్రమంలో 600 మార్కులకు 569 సాధించిన అర్పిత్ యాదవ్,556 మార్కులు సాధించిన తోటకూర వైష్ణవి,547 మార్కులు సాధించిన తోటకూర శ్రీవిద్య లను మెమంటో అందజేసి అభినందించారు. 100శాతం ఉత్తీర్ణత మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాతకు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం పాముకుంటలో దుర్గామాత, బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొని దుర్గమాత ఆలయం, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ . తదనంతరం తమ గ్రామానికి ఉత్సవాల సందర్భంగా విచ్చేసిన జిల్లా అధ్యక్షునికి శాలువతో పాముకుంట గ్రామ బిజెపి నాయకులు సత్కరించారు. మండల సీనియర్ నాయకులు కాయితి బాల్ రెడ్డి, రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కాకల నవీన్, పాముకుంట గ్రామ శాఖ అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్, గొడుగు గణేష్‌లు పాల్గొన్నారు.





## తండ్రికి తలకోరిమి పెట్టిన కూతురు రాములమ్మ

### - పేదరికం వలన విధికి తలవంచిన కునూరు యాదయ్య గౌడ్

**తొలి అక్షరం/రామన్నపేట, మే 4:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో కూనూరు యాదయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగాతన యొక్క పేదరికాన్ని గుర్తుకు చేసుకుంటూ గ్రామ ప్రజలు ఆయన భౌతికకాయం వద్ద కన్నీరు మున్నీరు అయినారు యాదయ్యకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె రాములమ్మ తండ్రికి తలకోరిమీ పెట్టినది అసలే పేదరికం ఆ పైన అనారోగ్యంఆ తండ్రిని బ్రతికించుకోవాలని తన ఇద్దరు కుమార్తెలు ఎన్నో ప్రయత్నాలు చేసినా వారి యొక్క పేదరికం వలనఆ కుటుంబ సభ్యులు విధిరాత నుంచి యాదయ్య గౌడ్ ను కాపాడుకోలేకపోయారు ఆ కూతుర్లుఆయన యొక్క కూతుర్ల బాధను చూసి గ్రామ ప్రజలు కన్నీరు పెట్టుకున్నారుఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు తెలిపినారు

## ఎమ్మెల్యే వీరేశం నూతన గృహ ప్రవేశం: ఎమ్మెల్యేకు సన్మానం.....



**తొలి అక్షరం/రామన్నపేట, మే 4:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో తన నూతన గృహప్రవేశం సందర్భంగా రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన దేవిరెడ్డి సత్తిరెడ్డి (విశ్వంభర పత్రికా ప్రతినిధి), వెల్లంకి గ్రామానికి చెందిన పోలు వెంకట్ రెడ్డి లు ఎమ్మెల్యేను కలసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొలి అక్షరం/రామన్నపేట, మే 4:** రామన్నపేట మండలంలోని శోభనాద్రి పురం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో 1999-2005 ఏడోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటిహెడ్మాస్టర్ పద్మయ్య, యాదగిరి, వీరయ్య,పవన్ కుమార్, నిర్మల, హేమలత,జేబున్నిస బేగంలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాప కాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

## శ్రీసూరమాంబ సమేత కంఠమహేశ్వరస్వామీ నూతన విగ్రహ ప్రతిష్ఠ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 4:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ , మునుగోడు నియోజకవర్గంలోని సంస్థన్ నారాయణపూర్ మండల్ పరిధిలోని మల్లారెడ్డి గూడెంలో శ్రీ సూరమాంబ సమేత కంఠ మహేశ్వర నూతన విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతితో కలిసి పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ .

# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**● లారీలు, గన్నీ బ్యాగుల కోరతను నివారించి తడిసిన దాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి ● రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట, మే 4:** రామన్నపేట మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.నీర్నెంల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెలలు గడుస్తున్నా కొనుగోలు వేగవంతం కాకపోవటంతో వాతావరణంలో మార్పులు, వర్షాల మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.పట్టాలు కిరాయికి తేవడంతో ఆర్థిక భారం అవుతుందని అన్నారు. లారీల కొరత ఉండటంతో అన్లోడింగ్ ఆలస్యమవుతుందన్నారు. లారీలు, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలన్నారు.ఎ గ్రేడ్ దాన్యాన్ని కూడా బి గ్రేడ్ దాన్యంగా కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఇప్పటికే నీరు లేక పంటలు ఎండిపోయిన మరియు వడగాండ్ల వానతో మరింత నష్టపోయిన్న రైతులు మార్కెట్లో పోసి కాలయాపన చేయడంతో ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికార, ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్,జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, నాగటి అంజయ్య, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఆవిష్కరణ

**● ముఖ్య అతిథితులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి మండలం అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథితులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొని మహనీయుల విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయిన మహనీయులు డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు దళితులు గిరిజన వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక,సౌర్వభౌమాధికారాన్ని పట్టించుకోనిందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు.బాబు జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీలకతీతంగా కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సాగుబావి మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి అభిషేకం అలంకరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ సాగుబావి మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి అభిషేకము అలంకరణ మోటకొండూర్ కార్తీక్ శర్మ పంతులుచే అమ్మవారిని ఘనంగా పూజించడం జరిగింది. ఆత్మకూరు(ఎం)ప్రజల ఆరాధ్య దైవం ఆ తల్లి దయతోటి ఆత్మకూరు ప్రజలు సుఖ సంతోషాలతో పాటు పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆత్మకూరు ప్రజలు రైతులు అందరు సంతోషంగా ఉండేటట్టు చూడాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బీసు చందర్ గౌడ్ , శ్రీ సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, బొబ్బల నవీన్ రెడ్డి దంపతులు, బీసు శంకరయ్య గౌడ్ దంపతులు ,బీసు కృష్ణ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చీర్క రాంరెడ్డి దశదినకర్మకు హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రూరల్ బిజెపి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు వారితో పాల్గొన్న నాయకులు నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, పాల్గొన్నారు.

# గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం

**● కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్**




**తొలి అక్షరం/నరసింహుల పేట మే 4:** తెలంగాణ ప్రభుత్వం గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికిందని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జన గణనతో పాటు కుల గణనను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేయడంలో తెలంగాణ ప్రభుత్వం రోల్ మోడల్ గా నిలిచిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇటు కేంద్రంతో పాటు భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు..అలాగే ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియకు తెలంగాణ శ్రీకారం చుట్టిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగే కులగణన కోసం తెలంగాణలో అనుసరించిన మోడల్ ను పరిగణలోకి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ తీర్మానం చేసిందని వివరించారు. ఇక పౌర సమాజం, మేధావులు, కులసంఘాల నాయకులు, విద్యావేత్తలు ఇచ్చే సలహాలు, సూచనలు తీసుకుని రాష్ట్ర సర్కారు కులగణన నిర్వహించిన విషయాన్ని సీడబ్ల్యూసీ ప్రస్తావించడం విశేషం తెలిపారు.ప్రజలు గులాబీ పార్టీని గులాబీ లీడర్లను ఏనాడో మరిచారని నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ఆలోచనతో రోజురోజు ఇంకా దిగజారి గులాబీ నేతలు మాట్లాడడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి నోరు లేక సోషల్ మీడియాలో దృశప్రచారం చేయడం సబబు కాదని 10 సంవత్సరాలుగా ఏనాడు కూడా పేదవాడికి ఇండ్లు మంజూరు చేయాలని ఆలోచన లేకుండా నిత్యం కమిషన్ల కోసం కక్కుర్తి పడి తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి చెందుతుందని వారు దుయ్యబట్టారు.

## కలిసిపనిచేదాం..గుడి నిర్మిద్దాం..!!

**● మంచి ఆలోచన..దృఢ సంకల్పంతో నిర్మిద్దాం..**

**● ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, సంధ్యారాణి**





**తొలి అక్షరం/నెల్లికుదురు,మే 4:** కుల మతాలకు అతీతంగా కలిసి పనిచేసే గుడి నిర్మాణం పూర్తి చేద్దాం ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు సంధ్యారాణి దంపతులు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో నూతనంగా నిర్మాణ నిర్మాణం చేపట్టిన శ్రీ రామాలయం శ్రీరామ గిరిలో శ్రీ సీతారామ మందిర నిర్మాణ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా మందిర నిర్మాణ స్ఫూర్తి ప్రదాత శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు సంధ్యారాణి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ, శ్రీరామగిరిలో శ్రీరామ మందిరం నిర్మించడం ఒక మంచి ఆలోచన అందరూ కుల మత రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా ఈ నిర్మాణం చేపట్టాలని,నా వంతు సహకారం ఉంటుందని ప్రభుత్వం నుంచి కూడా నేను సహకారం అందే విధంగా చూస్తాను, ఈ నిర్మాణ కమిటీని కార్యకర్తలకు ఎల్లవేళలా నా వంతు సహకారం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో కపిలవాయి కృష్ణమూర్తి ,హైదరాబాదు నుండి వచ్చినటువంటి వాస్తు శాస్త్ర ప్రావీణ్యులు, పండితులు, లక్ష్మీ నరసింహ స్వామి ఉపాసకులు కండ్లకుంట జ్వాల నరసింహమూర్తి, బుచ్చమాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్తులందరూ ప్రతి ఇంటి నుండి మంగళ హారతులతో వచ్చి కార్యక్రమంలో భక్తి పారవశంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళాధర్ రాజు వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి, కొత్తపల్లి రాములు మాజీ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సుభాషిణి మాజీ ఎంపీటీసీ డొనికెన శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి నర్సయ్య, రామగిరి ఉప్పలయ్య, నర్సింగ అశోక్, డొనికని మల్లయ్య, తూటి పుల్లారెడ్డి,బొమ్మిడి యాకి రెడ్డి, పోతరాజు యాదగిరి, గొల్లపల్లి యాదగిరి, మద్దెల సమ్మయ్య తదితర గ్రామస్తులందరూ పాల్గొన్నగా శ్రీ జి పి. ఆవెన్స్ సంస్థ ఎండీ ఫౌండర్, సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, కో ఫౌండర్ డాక్టర్ నరేందర్ లు గర్భాలయంలో మూలవిరాట్ విగ్రహాలు సమర్పిస్తామని తెలియజేయడం చాలా అభినందనీయమన్నారు.దాతలుగుడి నిర్మాణంలో మేము విరాళాల సేకరణలో నిర్మాణం తలపెట్టిన ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని ప్రతి కుటుంబం కూడా ఈ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని నిర్మాణం పూర్తి గావించుకొని స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా శ్రీమాన్ కల్లకుంట జ్వాలా నరసింహమూర్తి అభినందనలు తెలియజేస్తూ గ్రామస్తులను అభినందించారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా, మే 4:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి,వీరారెడ్డిపల్లి గ్రామాల్లో ఒడ్లు కొనుగోలు కేంద్రాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ బీజేపీ నాయకులతో కలసి సందర్శిచారు. ఈసందర్భాగ అశోక్ గౌడ్ మాట్లాడుతూ నెలక్రితం అకాల వర్షాలతో మండలంలో పంట ఇప్పటికే డెబ్బతింటే ఉన్న కొద్దోగొప్పో పంట తీసుకొచ్చి ఒడ్లు కొనుగోలు కేంద్రాల్లో పోస్తే మోడి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తున్న ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు ముందు చూపు లేకుండ నిర్లక్ష్యంగా కాంట పెట్టక, హమాలీలను పెట్టక ఒడ్లు కొనుగోలు చెయ్యక రైతులను నిలువెల్లా ముంచుతుందని అన్నారు. ఇకనైనా తక్షణమే కూలీలను సమకూర్చి వడ్లును కొనుగోలు చేయ్యాలని అన్నారు.



## వడ్డె ఓబన్న ఆశయాలు సాధించాలి: ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ర్యాలీలో పాల్గొని ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సోదరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వడ్డె ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా వుందని ఓబన్న ఆశయాలు సాధించాలన్నారు. ఆలేరు నియోజకవర్గంలో నా గెలుపుకు వడ్డెర సోదరులు ఉయ్యాలవారి నర్సింహా రెడ్డి కి ఎలా తోడుగా ఉన్నారో వడ్డెర సోదరులు కూడా అలా నాకు కృషి చేశారని అన్నారు.తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న అన్నారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి జీవితాంతం తోడుగా ఉండి అనేక పోరాటాలు చేశాడు వడ్డే ఓబన్న చేశాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన పోరాటయోధుడు కొనియాడారు. అలాంటి మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. వడ్డెర జాతికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,జూనియర్ కళాశాలలో 2003-2004,బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న, అధ్యాపకులు నాగయ్య, బిఎన్రెడ్డి లు, మాట్లాడుతూ గురువుల మాటలు విని ఆ రోజు చక్కగా చదువుకున్న విద్యార్థులు,నేడు వివిధ,రంగాలలో స్థిర పడి హాయిగా బ్రతుకుతున్నారని, 10మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని అన్నారు.అదే విధంగా ఆ నాడు విద్యార్థులకు చదువుతో పాటు సమాజం పట్ల కూడ అవగాహన కల్పించి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని చెప్పడం జరిగిందని. ఈరోజు మా విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని ఈరోజు మా విద్యార్థులను చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని,గర్వంగా ఉందని అన్నారు.అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి అబ్దుల్ అలీం మాట్లాడుతూ మేము పాఠశాలలో చదువుకున్న రోజుల్లో మా ఉపాధ్యాయులు చదువుతో పాటు, మమ్మల్ని దండించి సరైన మార్గంలో నడిపారని అన్నారు.ఆ నాడు మా గురువుల మాటలు వినకపోతే ప్రస్తుత సమాజంలో మా పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారయ్యేదని అన్నారు. ఏదేమైనా ఆ నాటి గురువులు మాకు విద్య బుద్దులు నేర్పించి సరైన మార్గంలో నడిపించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇప్పటి విద్యార్థులు గురువులు ఒక్క మాట అనగానే తల్లిదండ్రులకు చెప్పడం, ఎదురు తిరగడం పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం వంటివి చేస్తూ తమ జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అలా కాకుండా గురువుల మాటలు విని తమ చదువు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలుతో స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య,ప్రసాద్ వెంకట్ రెడ్డి, పూర్వ విద్యార్థులు శేషు,కృష్ణ, వెంకటేష్,పూర్ణ చందర్,ప్రదీప్, విజయ్, పాండు, పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో ఘనంగా బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

- సర్కార్ దావాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** బీఆర్ఎస్ యువనాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా ఆధ్వర్యంలో స్థానిక సర్కార్ దావాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ రాజకీయాల్లో అత్యంత ప్రతిభను కనబరుస్తూ సామాన్య ప్రజల మనస్సును దోచుకున్న నాయకుడు మురళీకృష్ణ యాదవ్ అని ఈ సందర్భంగా కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్లు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నాయకులు నందిగామ శ్రీనివాస్, కొండ మల్లేష్, సుశాంత్, పిట్టల మల్లేష్, పిల్లి సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

- ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారు. తాను కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకోవటం కోసం మాత్రమే ప్రెస్ మీట్లు పెట్టి వార్తలలోకి ఎక్కడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నారు. తాను రైతుల మీద ప్రేమ కోసమో, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసమో మాట్లాడటం లేదు. దాదాపుగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెలకావాస్తుంది. ఒక్కొక్క మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు వచ్చింది. రైతుల ఖాతాలో డబ్బులు కూడా పడుతున్నాయి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాము. ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఆపద్బాంధవుడు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న సహకారంతో మిల్లర్ల విషయంలో గానీ, లారీల విషయంలో గాని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తూకమైన ధాన్యాన్ని ఎక్కడ ఆగకుండా అధికారులు చూసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ కి లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కొక్క రైతు వడ్లు కాంట కావాలంటే నెలలు నెలలు వేచి చూసేది కాంట అయినా పిదప డబ్బులు రావడానికి కూడా నెలలు గడిచేది. ఇప్పుడు అలాంటి సమస్యలు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసి ధాన్యం కాంటాయినా పిదప ట్రక్ షీట్ రాగానే మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లో జమ కావటం జరుగుతుంది. అదేవిధంగా గతంలో రైతులు పండించిన సన్నధాన్యాన్ని కొనే నాథుడే లేక రైతులు అమ్ముకోవటానికి అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఇకనైనా మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి హెచ్చరిస్తున్నాను అని అన్నారు.

## లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ స్థానిక వెంకటేశ్వర కాలనీ లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారిని అభినందిస్తూ భవిషత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు.స్థానిక ఫరూఖ్ నగర్ మండల విద్యాధికారి ( ఎంఈవో) మనోహర్ విద్యార్థులను అభినందిస్తూ జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విశ్రామించరాదని పట్టుదలతో చదివితే మంచి భవిష్యత్తు ఉందని దానిని సాధించి తీరాలని వారిని ప్రోత్సహించారు. మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వి.విశ్వనాథంసార్ యాజమాన్యం ఎండీ అంజాద్ పాషా,జె. తిరుపతయ్య, వి. కవిత విద్యార్థుల విజయాల పట్ల సంతోషం వ్యక్తం చేసారు .500 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు569 ఆలియ ఉన్నిసా 547 దీప్తి సాహు545 నందిక542 కిరణ్ తేజ539 ఆలియ బేగం. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

## గ్యాస్ బండ పక్కదారి... పర్యవేక్షణ శూన్యం

- గృహ వినియోగ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయి
- ఒక సిలిండర్ 1050 హోటల్కు
- అధికారుల నిర్లక్ష్యమా
- పలు సంఘాల నాయకులు డిమాండ్

**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 4:** డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో. దంతాలపల్లి. నరసింహుల పేట. మరిపెడ. కొరివి. డోర్నకల్. తోపాటువివిధ గ్రామాలలోగృహ వినియోగ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయి. వాటిని దర్జాగా టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వినియోగిస్తున్నారు. సబ్సిడీలో బ్లాక్ లో కొనుగోలు చేస్తూ వాటిని దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చాలా ప్రాంతాల్లో ఎక్కడ చూసినా టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లలో గృహాల్లో వినియోగించాల్సిన డొమెస్టిక్ సిలిండర్ లను వినియోగిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీలు హోటల్ కు సప్లై చేస్తున్నారు **పర్యవేక్షణ ఏది..?** గృహాల్లో వినియోగించాల్సిన సిలిండర్లను పక్కదారి పడుతూ కమర్షియల్ గా వినియోగిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఇంతవరకు.తనిఖీలు నిర్వహించాల్సిన టాస్క్ ఫోర్స్ పోలీసులు చర్యలు తీసుకోవడం లేదు.





## మూతబడ్డ చలివేంద్రం

- చలి వేంద్రం పెట్టారు..నిర్వహణ మరిచారు

**తొలి అక్షరం/నర్సింహులపేట,మే04:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నర్సింహులపేట చౌరస్తా వద్ద చలివేంద్రాలను ప్రారంబించారు.కానీ వాటి నిర్వహణ మాత్రం మరిచారు.దీంతో చౌరస్తా వద్ద ఉండే ఆటో డ్రైవర్లు,వివిధ గ్రామాల నుంచి వచ్చే సామాన్య ప్రజలు మంచి నీటి దాహార్తి కొరకు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి చలివేంద్రాన్ని పునరుద్దరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీ డీకే అరుణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీవర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ జన్మదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఫోన్ లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్ లో డీకే అరుణ నేతృత్వంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ లో మరియు తెలంగాణా లో పార్టీ బలోపేతం అవ్వాలని అదేవిదంగా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాధించాలని అన్నారు.

## మురళి యాదవ్ అన్నకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

- ఉప్పరిగడ్డ తండా మాజీ సర్పంచ్ చందు నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** అన్న అనే పదానికి అయన ఒక నిదర్శనం, అందరం మనమందరం ఒక్కటే చిన్న పెద్ద తేడా లేదు, ఎంతోమంది యువత కి ఆదర్శం గా నిలిచి ఎంతోమంది కుటుంబాల్లో అన్నగా నిలిచిపోయి కష్టమనే పేరు వింటే కష్టాన్ని ఇష్టం గా అందరికి అండగా నిలబడి ఆదుకునే మీ హృదయం ఎంతో గొప్పది.ఈ రోజు మీ పుట్టినరోజు సందర్భంగా ఆ తిరుపతి వెంకటస్వామి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యలతో వర్ధిల్లాలని భవిష్యత్తు లో ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరుకుంటూ మీకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు.చందు నాయక్,మాజీ సర్పంచ్, ఉప్పరిగడ్డ తండా

## చలివేంద్రం ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గంజ్ లో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నేత మన్నే జానకి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ,చలివేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...పట్టణంలోని గూంజ్ కు నిత్యం వచ్చే వందలాది ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, జ్రుమద్ ఖాన్,కొమ్ము కృష్ణ, నర్సింహులు,ప్రదీప్ మరోటీయ,భరత్ లోహటి, వాసు,మనీష్లు పాల్గొన్నారు.



# వికలాంగుల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

- న్యాయం కోసం... మే 13న డైరెక్టర్ కార్యాలయం ముట్టడి
- ప్రభుత్వ ఉద్యోగాల్లో రోస్టర్ 10లోపు మార్చాలి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది వికలాంగులు న్యాయహక్కుల కోసం పోరాడుతున్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) రాష్ట్రస్థాయి పిలుపు మేరకు మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి చేపట్టనున్నట్లు రంగారెడ్డి జిల్లా వికలాంగుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ 10లోపే ఉండేలా మార్చాలని, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులుండగా, కేవలం 4,90,044 మందికే పెన్షన్లు లభిస్తున్నాయి.(ఆర్ పి డబ్బుల్ డి) చట్టం (2016), మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ (2017) అమలులో విఫలమవుతున్నట్టు వేదిక పేర్కొంది. వికలాంగులపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, మహిళా వికలాంగుల రక్షణపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో స్పెషల్ విద్యా సంస్థలు లేకపోవడం వల్ల చాలా మంది వికలాంగ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు.ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలవ్వడం లేదని, వికలాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.2 లక్షలకు పెంచాలని, ఇద్దరు వికలాంగులు పెళ్లి చేసుకుంటే రూ.5 లక్షల ప్రోత్సాహకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మోటరైజ్డ్ వాహనాలు, పరికరాల పంపిణీ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు. ప్రతి మండలంలో భవిత్ సెంటర్లు ఏర్పాటు చేసి, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న (ఎన్ హెచ్ సి) సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తీవ్ర వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ రూ.25,000 ఇవ్వాలని వేదిక డిమాండ్ చేసింది. వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్
- కొత్తపేటలో ప్రిపరేషన్ సమావేశం



**తొలి అక్షరం/కేశంపేట, మే 04:** జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఆదివారం కేశంపేట మండలంలోని కొత్తపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అపాటి మండల అధ్యక్షుడు వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ప్రిపరేషన్ మీటింగ్ కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కేశంపేట మండలం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆయన నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా పార్టీ శ్రేణులు హాజరై కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కమిటీ సభ్యులుగా ఎం.డి. ఇబ్రహీం, అందే మోహన్ ముదిరాజ్, నాగమణిలను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 8 గంటలకు కొనయ పల్లి గ్రామంలో, 9 గంటలకు సంతాపూర్ గ్రామంలో బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు జగదీశ్వరప్ప, సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భాస్కర్, గిరి యాదవ్, అనుసూయమ్మ, కరుణాకర్ రెడ్డి, పెంటయ్య, వంశీ, రాములు, ఇబ్రహీం, రూప్ల నాయక్, లింగం యాదవ్, నర్సింహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి బ్రిడ్జిని పట్టించుకునే నాధుడు లేడా? ఇంకెంత మంది ప్రాణాలు తీస్తారు?

- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే4:** యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆదివారం రోజున మాట్లాడుతూ భువనగిరి నుండి జైదాపూర్ కి వెళ్లే మార్గంలో భువనగిరి వద్ద ఫ్లైఓవర్ నిర్మించడం జరిగింది. ఈ బ్రిడ్జి పూర్తిగా గుంతల మయంగా, సీకులు పైకి తేలడం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఇది. నిత్యం కూలీలు, రైతులు, పేద ప్రజలు ద్విచక్ర వాహనాల మీద,సైకిల్స్ మీద రోజు బోనగిరికి దినసరి కూలికి వస్తూ ఉంటారు. కనుక రాత్రి సమయంలో ఆ గుంతలు కనిపియ్యక అనేకమంది అందులో పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. గాయాల పాలవడం జరుగుతుంది. హాస్పిటల్లో లక్షల డబ్బులు విచ్చేస్తున్నారు. పేదల ప్రాణాలు అంటే వీళ్ళకి లెక్క లేదా? ఇంకా ఎన్ని ప్రాణాలు తీస్తారు. ఇప్పటికైనా ప్రయాణికుల సౌలభ్యం కొరకు ఈ బ్రిడ్జిని మరమ్మతు చేసి మరో ప్రాణం పోకముందే చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి వ్యవస్థని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, రైతులు,ప్రయాణికులు, పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు

- బీజేపీ అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజక వర్గ ఇంచార్జ్ అందే బాబయ్య



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ నాయకురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య హాజరై, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"డీకే అరుణ తెలంగాణలో మహిళా నాయకత్వానికి ప్రతీక. నిబద్ధత, దీక్ష, ప్రజల పట్ల ప్రేమతో ఆమె చేస్తున్న రాజకీయ ప్రస్థానం ప్రతి బీజేపీ కార్యకర్తకు ప్రేరణ. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభివృద్ధిలో ఆమె పాత్ర అనన్యసమానం. ప్రజా సమస్యలపై ఆమె గళమెత్తిన తీరు దేశ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మనం ఎంతో గర్వంగా, ఆనందంగా ఈ వేడుక జరుపుకుంటున్నాం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ, ఋషి, హరి భూషణ్, కురుమయ్య, ప్రశాంత్, నర్సింలు, సురేష్, రఘు గౌడ్, కాశోజు శివ, ఎల్లయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు వ్యాపారాలో ఆర్థికంగా ఎదగాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- నూతన బ్లాక్ అండ్ వైట్ బట్టల షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే
- పాల్గొన్న జర్నలిస్ట్ డాక్టర్ మల్లికార్జున్ నాయక్
- హాజరైన శంషాబాద్ గణేష్ గుప్తా, పలువురు పట్టణ ప్రముఖులు, తదితరులు




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 04:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో సాటిలేని మేటిగా యువతకు ఆకర్షించే విధంగా బ్లాక్ అండ్ వైట్ షాప్ ను షాప్ యజమాని శివ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఆదివారం శంషాబాద్ లో నూతన బ్లాక్ అండ్ వైట్ షాప్ బట్టల షాప్ ను ప్రారంభించారు. షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించి పూల బొక్కే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాప్ యజమాని శివకుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షాప్ యజమాని ఎమ్మెల్యేకు శాలువులతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువకులు సత్ప్రవర్తనతో వ్యాపారాలు చేసుకొని ఎదగాలని సూచించారు. యువకుల్ను వ్యాపారాలో ఎదిగినప్పుడే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. షాప్ లో మంచి క్వాలిటీతో కూడుకున్న బట్టలను కస్టమర్లకు సరసమైన ధరలలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాపూర్ రవి, మహేందర్ రెడ్డి, బండి గోపాల్ యాదవ్, నీరతి రాజు, దూడల వెంకటేష్ గౌడ్,ఆయిల్ కుమార్, మహేందర్ ముధిరాజ్, జిల్లా ఆనంద్ ముధిరాజ్,కోటేష్ గౌడ్,శేకర్ గౌడ్, ఇంద్రారెడ్డి, మల్లికార్జున పటేల్, అహ్మద్ ఆలీ, ఇమ్రాన్, చంద్ర రెడ్డి, రామావత్ రవి, జర్నలిస్ట్ రాజు, సభావట్ వెంకట్, నేనావత్ రాజు, దేవేందర్ పాల్గొన్నారు.



# పెన్షన్ చెల్లింపులు 16 రూపాయలు మాయం...

- లబ్ధిదారులు ఆందోళన
-ఇంత నిర్లక్ష్యమా పోస్ట్ ఆఫీస్ అధికారులు



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 4:** మండల కేంద్రం పాటు అన్న గ్రామాలలో పోస్టాఫీసులో ప్రతినెల ఇచ్చే పెన్షన్ లో 16 రూపాయలు ఇవ్వడం లేదంటూ పెన్షన్ తీసుకుంటున్న బాధితులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వం ప్రతి నెల వృద్ధులకు, వితంతువులకు 2,016 రూపాయలు, వికలాం గులకు 4,016 రూపాయల పెన్షన్ పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పోస్టాఫీసులో విధులు నిర్వహించే ఔట్సోర్సింగ్ సిబ్బంది ఫించన్ లబ్ధిదారులకు 2,000, 4,000 రూపాయలు ఇచ్చి, చిల్లర 16 రూపాయలను తన జేబులో వేసుకుంటున్నారని పెన్షన్ లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో తండాలలోపోస్టాఫీస్ సిబ్బంది చిల్లర 16 రూపాయలను తన జేబులో నింపుకుంటున్నరాన్ని ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. ఒకవేళ ఎవరైనా లబ్దిదారుడు చిల్లర ఎందుకు ఇవ్వడం లేదని పోస్టు ఆఫీస్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నిలదీస్తే చిల్లర డబ్బులు లేవని.. నీ దగ్గర చిల్లర డబ్బులు ఉంటే తీసుకుని రా.. లేకపోతే నేను ఇచ్చిన డబ్బులే తీసుకొని పోవాలంటున్నారాన్ని పింఛన్ లబ్ధిదారులు వాపోతున్నా ఇప్పటికైనా పోస్ట్ ఆఫీస్ జిల్లా అధికారులు స్పందించి పెన్షన్ దారులకు 2016 రూపాయలు డబ్బులు ఇప్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## భారతమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**తొలి అక్షరం/వనపర్తి:** వనపర్తి పట్టణంలో వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేజీ మూర్తి సతీమణి కేజీ భారతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి భారతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం. కేజీ మూర్తి కొడుకులు ను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. భారతమ్మ ను కోల్పోయిన బాధ నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/వనపర్తి:** వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన అమర్ నాథ్ గౌడ్ కూతురు చందన వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతనవధూవరులన ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరుల దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**తొలి అక్షరం/కోరుట్ల మే 4:** అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఎ న్నికైనటువంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్య క్షులు జంగం విజయ్,సాజిద్ పా షా,కోశాధికారి ఎస్.కె మక్సుద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమి యొద్దీన్ , కార్యవర్గ సభ్యులు, మ హమ్మద్ అఫ్రోజ్ , పోనగాని మహేం దర్, ఆదిల్ పాషా, భాషెట్టి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ము త్యాల రమేష్, సిద్ధికి హుస్సేన్, సిరి కొండ విజయసాగర్ లను ఘనంగా సన్మానించారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం

**తొలి అక్షరం/కోరుట్ల మే 4:** మెట్ పల్లి పట్టణంలో అమ్మ చా రిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనం గా అంతర్జాతీయ అగ్నిమాపక ది నోత్సవ వేడుకల సందర్భంగా సి బ్బందిని ఘనంగా సన్మానించిన అ మ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రమాదం చు ట్టు ముట్టినప్పుడు మేమున్నామం టూ ప్రాణాలకు తెగించి మనల్ని కా పాడే వారే అగ్నిమాపక సిబ్బంది అ ని ఆయన అన్నారు ఈ సందర్భం గా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో శాల్వలతో సిబ్బందిని ఘ నంగా సన్మానించారు ఫైర్ సిబ్బంది ఎండీ వహీదుల్లా ఖాన్ మధుకర్, రంజిత్,చంద్రశేఖర్ ,నరేష్ ,మహర్షీ, నికిల్ ,రంజిత్ కుమార్ పాల్గొన్నారు



## పెద్దపల్లి నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా నిమ్మకాయల ఏడుకొండలు



**తొలి అక్షరం/గోదావరిఖని: మే 04:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, వార్డు, మండల, పట్టణ, మరియు డివిజన్ ల కమిటీ ఏర్పాటుకై పెద్దపల్లి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకుడిగా నిమ్మకాయల ఏడుకొండలు ను నియమించారు. ఆదివారం ఏడు కొండలు మాట్లాడుతూ, తనను నియమించి నందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నర్సింహులు, పాలిటిబ్యూరో సభ్యులు అరవింద్ గౌడ్, జాతీయ నాయకులు టీటీడి, మెంబెర్ నన్నూరి నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కంబంపాటి రాంమోహన్ రావు, టీఎన్టీయూసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఏంకే, బోస్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి రాష్ట్రంలో పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని ఏడుకొండలు అన్నారు. కాగా ఏడుకొం డలు నియామకం పట్ల పలువురు టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## డీఎంహెచ్ఓ అధికారికి మద్దతు తెలిపిన టిడిపి జిల్లా అధ్యక్షులు..



**తొలి అక్షరం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా డీఎంహెచ్ఓ కలిసి గోదావరిఖనిలో జరిగిన సంఘటన పైన పూర్తి మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అధికార పార్టీ నాయకులు చేసిన దౌర్జన్యం పైన సక్రమంగా విచారణ చేసి జిల్లా మంత్రి జిల్లా ఎమ్మెల్యేలు అధికారికి అండగా నిలబడి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారుల ఎలాంటి బెదిరింపులకు పాల్పడితే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించాడు డీఎంహెచ్ఓకి సంపూర్ణ మద్దతు ప్రకటించి తెలియజేయడం జరిగింది.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/బచ్చన్నపేటమే 04:**–మండలంలోని తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాం పేట రవీందర్ రెడ్డి, మట్టి శ్రీనివాస్,ఇస్మాయిల్, మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు, కాంగ్రెస్ నాయకులు దొమ్మట మల్లేష్, మేకల రమేష్, గోలకొండ నాగరాజు, దొమ్మాట చందు, హాజరైనూతనవదువరులను నిండు మనుస్సుతో ఆశీర్వదించారు.

## శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

### - శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి,మే 04:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీలో గల దత్తక్షేత్రంలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో దత్త భగవానుడు సాయి బాబా విగ్రహాలకు ప్రత్యేక అర్చన అభిషేకాలు హెూమాలు యాగాలు వంటివి నిర్వహించారు ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారుమాజీ మేయర్ అమర్ సింగ్ సీనియర్ నాయకులు బండి సతీష్, పప్పుల అంజిరెడ్డి, బండి శ్రీరాములు, ఆలయ కమిటీ చైర్మన్ వేణు ఉత్సవ కమిటీ ప్రతినిధి సాంబిరెడ్డి, రాజా , కాలనీ వాసులు శశిమోహన్ గుప్తా, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.





# గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి

**● సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి ● జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 4:** ప్రభుత్వం గొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామినిచ్చి అమలు చేయాలని గొల్ల కాపర్ల గ్రామీణసహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రం సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి




సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుంది. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదు. రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయి. రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదు. రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయి. గొల్లకురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో



ఎవరిని కలిసే అవకాశం ఇవ్వటం లేదు. శాఖకు శాశ్వత డైరెక్టర్ను, ఇతర అధికారులను నియమించడంలేదు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి.ఎం.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్, జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య గంద్రకోటి కుమార్ , దూదిమెట్ల మోహన్ రావు చిత్తారి సోమన్న, ఆమడగాని రఘు, శ్రీను, తండ మహేష్, గజ్జి మల్లేష్ ,సత్తి ధోని కొమ్మనబోయిన వెంకన్న, రాజు, దేవన బోయిన మల్లేష్, సోమన బోయిన లింగయ్య, నదునూరి లింగయ్య శంకర్, కొండ రాము, బయ శ్రీను పాల్గొన్నారు.

# మాల్దీవ్ విందులు సన్ రైజర్స్ దారుణ ఓటమి చిందులు

పది మ్యాచ్ లలో మూడు ఓటములు.. పాయింట్ల పట్టికలో కింది నుంచి రెండో స్థానం.. రన్ రేట్ కూడా అత్యంత దారుణం.. ఛేజింగ్ లో దమ్ము లేదు.. మొదట బ్యాటింగ్ లో చార్మ్ లేదు..నిరుదు మైదానంలో దిగితే 300 కొడతారనే హైప్.. ఈసారి కిందా మీద పడినా 200 కొట్టలేని దుస్థితి.. గెలిచిన మూడు మ్యాచ్ లు కూడా బలహీన జట్లపైనే.. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో ఇదీ సన్ రైజర్స్ హైదారాబాద్ పరిస్థితి. నిరుదు రన్నరప్ జట్టు ఇదేనా? అనే డౌట్.గ్రౌండ్ లో ప్రదర్శన అలా ఉంటే.. గ్రౌండ్ బయట..? ఏప్రిల్ 25న చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ లో గెలిచాక ఇక ఐపీఎల్ టైటిల్ సాధించామని అనుకున్నారేమో..? సన్ రైజర్స్ జట్టును మాల్దీవ్స్ టూర్ కు పంపారు. అక్కడ బీచ్ లలో ఆటగాళ్లు ఎంజాయ్ చేశారు. తీరా శుక్రవారం గుజరాత్ తో మ్యాచ్ లో చూస్తే దారుణంగా ఓడిపోయారు. దీనికిముందు హైదరాబాద్ లో పబ్ లలో తిరుగుతూ కనిపించారు సన్ రైజర్స్ ఆటగాళ్లు.విహారం, వినోదం, విందులను ఎవరూ కాదనరు.. ఎప్పుడూ క్రికెట్ అనే పరిస్థితి నుంచి రిలాక్స్ కోసం ఇలాంటివి ఉండాల్సిందే. కానీ, జట్టు తీవ్ర కష్టాల్లో ఉన్నప్పుడు టూర్లు చేసి, మైదానంలో దారుణ ప్రదర్శన కనబరిస్తేనే విమర్శలు వస్తాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం అలాంటి విమర్శలనే ఎదుర్కొంటోంది.



జట్టు కూర్పే బాగోలేదా?సన్ రైజర్స్ ఆటగాళ్ల ఎంజాయ్ మెంట్ ను పక్కనపెడితే జట్టు కూర్పు కూడా విమర్శలకు తావిస్తోంది. టాప్ ఆర్డర్ (ఓపెనర్లు, వన్ డౌన్) ముగ్గురూ ఎడమ చేతి బ్యాటర్లే. మంచి ఆటగాళ్లే అయినా లెఫ్ట్–రైట్ కాంబినేషన్ చూడాలి కదా? ఇక బౌలింగ్ లోనూ పదును లేదు. టీమ్ ఇండియా సీనియర్ పేసర్ మొహమ్మద్ షమీ తేలిపోయాడు. అతడి కంటే హర్షల్ పటేల్ మెరుగ్గా బౌలింగ్ చేశాడు. ఇక సమర్థుడైన స్పిన్నర్ లేనే లేదు. జీషన్ అన్సారీని తీసుకొచ్చినా అతడు ఇంకా కొత్తవాడే. కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ మంచి బౌలర్ అయినప్పటికీ.. ఈసారి ఐపీఎల్ లో రాణించలేదు.సీజన్ మధ్యలో ఆటగాళ్లను టూర్ తీసుకెళ్లడం కూడా సరైనది కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. పోనీ, విరామం, వినోదం తర్వాత ఆటగాళ్లు రెచ్చిపోతారు అనుకుంటే.. అదేమీ జరగలేదు. ఫలితంగా గుజరాత్ చేతిలోనూ ఓడిపోయి ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు ఔట్ అయ్యారు.ఆడేసుకుంటున్న సోషల్ మీడియా సన్ రైజర్స్ మైదానంలో సరిగా ఆడకపోవడాన్ని తేలిగ్గానే తీసుకున్న అభిమానులు.. మైదానం బయట వారి తీరును తట్టుకో లేకున్నారు. ఫలితంగా ట్రోల్స్– మీమ్స్ తో సోషల్ మీడియాలో ఆడేసుకుంటున్నారు.

# గ్రౌండ్ లో అంపైర్లతోనే లొల్లి ఐపీఎల్ లో కెప్టెన్ పై వేటు

తన ఔట్ సందర్భంగానూ వాగ్వాదం.. తమ జట్టు ఫీల్డింగ్ సందర్భంగానూ వాగ్వాదం.. ఇదేదో తోటి ఆటగాళ్లతో కాదు.. అంపైర్లతో.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఓ కెప్టెన్ నిర్వాకం. దీంతో ఈ సీజన్ లో తొలిసారిగా ఓ వేటు పడనున్న కెప్టెన్ గా అతడి పేరు వినిపిస్తోంది. గతంలో ఓవర్లు నిదానంగా వేసినందుకు (స్లో ఓవర్ రేట్) మ్యాచ్ నిషేధం ఎదుర్కొనాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ రూల్ లేకున్నా.. వేరే నిబంధనల కింద ఆ కెప్టెన్ పై సస్పెన్షన్ విధించే అవకాశం కనిపిస్తోంది.టీమ్ ఇండియా యువ బ్యాట్స్ మన్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ శుక్రవారం సన్ రైజర్స్ హైదరాబాద్ తో మ్యాచ్ లో మంచి జోష్ లో ఉండగా రనౌట్ అయ్యాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్ లో ఇది జరిగింది. తనను ఔట్ ఇచ్చినందుకు ఫీల్డ్ అంపైర్ తో పాటు బౌండరీ లైన్ వద్ద ఉన్న అంపైర్ తోనూ గిల్



వాగ్వాదానికి దిగాడు. సన్ రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎల్బీడబ్ల్యూ కోసం 14వ ఓవర్ లో అప్పీల్ చేయగా అంపైర్ ఇవ్వలేదు. డీఆర్ఎస్ లో అంపైర్స్ కాల్ అని రావడంతో గిల్ తీవ్ర అసహనానికి గురయ్యాడు.ఈ రెండు ఘటనలూ గిల్ పై వేడు పడుతుందా? భారీ జరిమానా కూడా విధిస్తారా? అనే చర్చను రేకెత్తిస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.8 ప్రకారం మాత్రం గిల్ పనిష్మెంట్ తప్పించు కోలేడు.ఆర్టికల్ 2.8 ప్రకారం.. అంపైర్ల నిర్ణయంపై తీవ్ర నిరసన తెలపడం, వారి నిర్ణయం ఇష్టం లేకుంటే ఆట ఆపేందుకు ప్రయత్నించడం, క్రీజు వీడడం, నిరసనలో భాగంగా తలను తీవ్ర స్థాయిలో ఊపడం, ఎల్బీడబ్ల్యూగా ప్రకటించినప్పుడు ఇన్ సైడ్ ఎడ్జ్ తీసుకుందని చెప్పేలా చూపడం, క్యాచ్ పట్టినప్పుడు బంతి బ్యాట్ కు కాకుండా ప్యాడ్లు, భుజానికి తాకిందని మళ్లీ మళ్లీ చెప్పడం, అంపైర్ నుంచి దూకుడుగా టోపీ లాక్కోవడం, అంపైర్ నిర్ణయంపై తీవ్రస్థా యిలో చర్చించడం తప్పదాలు. వీటిలో రెండు సెక్షన్లు మాత్రం గిల్ కు సరిపోయే చాన్సుంది.

# మీ ఫోన్ రిపేర్ సాధ్యమేనా మంత్రిత్వ శాఖ త్వరలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది




**న్యూఢిల్లీ:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ త్వరలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. స్మార్ట్ఫోన్లు, ట్యాబ్లెట్లకు రిపేరబిలిటీ సూచీ (ఇండెక్స్)ని తప్పనిసరి చేయబోతోంది. దీని ప్రకారం వీటిని తయారు చేసి అమ్మే కంపెనీలు ఇక తప్పనిసరిగా రేటింగ్ రూపంలో వాటి రిపేరబిలిటీ ఇండెక్స్ను సూచించాలి. ఇది ప్రస్తుతం ఇంధన సామర్థ్యానికి సంబంధించి ఏసీలు, బల్బులు, ఫ్రిజ్లు, ఫ్యాన్లకు అమలు చేస్తున్న రేటింగ్స్ రూపంలో ఉంటుంది. తాము కొన్న స్మార్ట్ఫోన్లు, ట్యాబ్లెట్లు, కంప్యూటర్లు, ఇతర కీలక ఎలక్ట్రానిక్ పరికరాలకు సరైన రిపేర్ సదుపాయాలు లభించడం లేదని వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కేంద్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకోబోతోంది. దీంతో వినియోగదారులు ఈ వస్తువులను కొనే ముందే ఈ ఇండెక్స్ ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు. దీనికి సంబంధించి కేంద్ర వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి భారత్ ఖేరా నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఇప్పటికే ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే రిపేరబిలిటీ ఇండెక్స్కు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేస్తుందని మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే చెప్పారు. ముందు స్మార్ట్ఫోన్లు, ట్యాబ్లెట్లకు ఈ సూచీని అమలు చేసి తర్వాత ల్యాప్టాపులు, డెస్క్ టాప్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలన్నిటికి విస్తరిస్తారని ఆమె తెలిపారు. ఆయా వస్తువులకు సంబంధించిన రిపేరబిలిటీ ఇండెక్స్ను ప్రతి కంపెనీ తన విక్రయ కేంద్రం, ప్యాకింగ్, వెబ్సైట్ల ద్వారా తెలియజేయాల్సి ఉంటుంది.

రేటింగ్ ఇలాఎలక్ట్రానిక్ పరికరాల్లోని కీలక విడిభాగాలైన డిస్ప్లే స్క్రీన్లు, బ్యాటరీలు, కెమెరా అసెంబ్లీలు, చార్జింగ్ పోర్టులు, స్పీకర్లను రిపేర్ చేయడానికి ఉన్న అవకాశం, అందుబాటులో ఉండే విడిభాగాలు, సాఫ్ట్వేర్ అప్డేట్ విధానాల ఆధారంగా ఈ రిపేరబిలిటీ ఇండెక్స్ రేటింగ్స్ ఉంటాయి. ఏదైనా ఒక సర్వీస్ సంతృప్తికరంగా ఉంటే ఐదు పాయింట్లు, మధ్యస్థంగా ఉంటే మూడు పాయింట్లు ఇస్తారని భారత్ ఖేరా తెలిపారు. అమెరికా, ఈయూ, ఫ్రాన్స్తో సహా అనేక దేశాలు ఇప్పటికే ఈ రిపేరబిలిటీ ఇండెక్స్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ విధానానికి సిద్ధమవుతోంది.

# ఏ కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్ తిరస్కరిస్తారు

తరచుగా ప్రజలు ఆరోగ్య బీమాను కొనుగోలు చేసిన తర్వాత బీమా కంపెనీ వారి చికిత్స ఖర్చు మొత్తాన్ని భరిస్తుందని అనుకుంటారు. కానీ ఆ వాదన తిరస్కరించబడినప్పుడు, ఇబ్బంది, కోపం రెండూ పెరుగుతాయి. బీమా కంపెనీలు ఉద్దేశపూర్వకంగా క్లెయిమ్లను తిరస్కరిస్తాయా అనే ప్రశ్న తలెత్తుతుంది? అయితే ఇది ప్రతిసారీ జరగదు. నిజానికి చాలా సందర్భాలలో కొంచెం జాగ్రత్తగా ఉంటే క్లెయిమ్ తిరస్కరణను నివారించవచ్చు. అందుకే ఆరోగ్య బీమా క్లెయిమ్లు తిరస్కరించడానికి గల కారణాలు, మీరు దానిని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.ముందుగా ఉన్న వ్యాధులను బహిర్గతం చేయకపోవడం:'అత్యంత మంచి విశ్వాసం' సూత్రం ఆరోగ్య బీమా ప్రపంచంలో వర్తిస్తుంది. దీని అర్థం బీమాను కొనుగోలు చేసేటప్పుడు పాలసీదారుడు, బీమా కంపెనీ ఇద్దరూ పూర్తి నిజాయితీతో సమాచారాన్ని పంచుకోవాలి. కానీ చాలా మంది మధుమేహం, అధిక రక్తపోటు లేదా గుండె సమస్యలు వంటి ముందుగా ఉన్న పరిస్థితులను వెల్లడించరు. ఇలా చేయడం ద్వారా బీమా కంపెనీ మీ




క్లెయిమ్ను తిరస్కరించవచ్చు. దీన్ని నివారించడానికి మార్గం చాలా సులభం. పాలసీని కొనుగోలు చేసేటప్పుడు ఏదైనా అనారోగ్య సమస్య మీకు చిన్నదిగా అనిపించినా, మీ పూర్తి వైద్య చరిత్రను వెల్లడించండి. ఇది మీ క్లెయిమ్ను సురక్షితంగా ఉంచుతుంది.పాలసీ నిబంధనలను సరిగ్గా చదవకపోవడం:తరచుగా ప్రజలు పాలసీని కొనుగోలు చేసేటప్పుడు దాని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదవరు. మీరు తరువాత క్లెయిమ్ చేసినప్పుడు చికిత్స బీమా పరిధిలోకి రాలేదని లేదా దానిపై వర్తించే వెయిటింగ్ పీరియడ్ ఉందని మీరు కనుగొంటారు. చాలా పాలసీలలో శస్త్రచికిత్సలకు (హెర్నియా, కంటిశుక్లం వంటివి) 2–3 సంవత్సరాలు వేచి ఉండే సమయం ఉంటుంది. దీన్ని నివారించడానికి పాలసీ అన్ని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదవండి. మీకు ఏమీ అర్థం కాకపోతే, ఏజెంట్ను లేదా బీమా కంపెనీని అడగండి.సకాలంలో బీమా పాలసీని పునరుద్ధరించకపోవడం:మీ పాలసీ ల్యాప్స్ అయితే బీమా కంపెనీ మీ క్లెయిమ్ను తిరస్కరించవచ్చు. కొన్నిసార్లు ప్రీమియం చెల్లించడానికి చివరి తేదీ ఎప్పుడు అనేది ప్రజలు మర్చిపోతారు. దీని వలన వారి కవరేజ్ గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ పాలసీని ఆటో–పే మోడ్లో ఉంచాలి. చెల్లింపులు సకాలంలో జరిగేలా మీరు రిమైండర్లను కూడా సెట్ చేయవచ్చు.

## మెగాస్టార్ చిరంజీవితో సినిమా నయనతార రెమ్యునరేషన్ ఎంతో తెలుసా

కోలీవుడ్ స్టార్ నటి, లేడీ సూపర్ స్టార్ నయనతారకు దక్షిణ భారతదేశంలో విపరీతమైన డిమాండ్ ఉంది. ఓ వైపు స్టార్ హీరోల సినిమాలు చేస్తూనే మరో వైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు చేస్తోందీ అందాల తార. నయనతారను 'లేడీ సూపర్ స్టార్' అని పిలవడానికి కారణం ఆమె పోషించిన పాత్రలే అని చెప్పవచ్చు. తాజాగా ఈ ముద్దుగుమ్మ దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా మారిందని సమాచారం. భారీ బడ్జెట్ చిత్రాలకు నయనతార సుమారు 10 కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటుంది. గతంలో షారుఖ్ ఖాన్ జవాన్ సినిమాలో నటించినందుకు ఆమె ఇదే స్థాయిలో పారితోషికం అందుకుంది. ఇప్పుడు కూడా దీనిని కొనసాగిస్తోందీ అందాల తార. అయితేఇది ఇప్పుడు దాదాపు రెట్టింపు అయ్యిందని తెలుస్తోంది. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవితో ఒక సినిమా చేయనుందని తెలుస్తోంది. ఈ పాత్ర కోసం ఆమె తన కెరీర్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటోందని తెలుస్తోంది.చిరంజీవి సినిమా కోసం నయనతార 18 కోట్ల రూపాయలు అడిగిందని సమాచారం.



ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రాధాన్యంతో పాటు నిడివి ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. అందుకే నయన్ అంత పెద్ద మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీని గురించి నిర్మాతలు ప్రస్తుతం లేడీ సూపర స్టార్ తో చర్చలు జరుపుతున్నారు. ఒక వేళ ఇదే నిజమైతే, ఆమె దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి నయనతారే అవుతుంది .ప్రియాంక చోప్రా భారత దేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా గుర్తింపు పొందింది. రాజమౌళి-మహేష్ బాబు సినిమాకు ఆమె 30 కోట్ల తీసుకుంటోందని తెలుస్తోంది. ఇక దీపిక, అలియా, కంగనా రనౌత్ కూడా 15-20 కోట్ల రూపా యల రెమ్యు నరేషన్ తీసుకు ంటున్నట్లు సమాచారం.

ఆ తర్వాతి స్థానంలో నయనతార ఉందని చెబుతున్నారు. అయితే దక్షిణాన మాత్రం నయన తారే టాప్ లో ఉంటోందని టాక్.

# పుష్ప లాంటి సినిమాలు చాలా వచ్చాయ్.. కింగ్ నాగార్జున షాకింగ్ కామెంట్స్

తెలుగు సినిమా ఖ్యాతిని మరింత పెంచిన సినిమాల్లో అల్లు నటించిన పుష్ప కూడా ఉంటుంది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రెండు పార్టులుగా వచ్చిన ఈ మూవీ.. పాన్ ఇండియా లెవెల్లో భారీ హిట్ అందుకుంది. బన్నీ ఈ చిత్రంతో బాలీవుడ్ ప్రేక్షకులను కూడా పలకరించారు. ఎటువంటి అంచనాలు లేకుండా బాలీవుడ్ లో రిలీజైన పుష్ప-1 ఘన విజయాన్ని సాధించింది. ఒక్క బాలీవుడ్ లోనే ఏకంగా రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ క్రమంలో పుష్ప-2 పై కూడా హిందీ ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.వారి అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా వచ్చిన పార్ట్ 2.. విడుదలైన రోజు నుంచే పుష్ప రాజ్ బాక్సాఫీస్ వద్ద తన హవాని చూపించింది. ఒక్క బాలీవుడ్ లోనే వందల కోట్ల రూపాయలను కలెక్ట్ చేసింది. హౌస్ ఫుల్ థియేటర్లతో వరల్డ్ వైడ్ గా పుష్ప-2 1800 కోట్లు వసూలు చేసింది. దీంతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వేవ్స్' సమ్మిట్ లో ఈ సినిమా గురించి కింగ్ నాగార్జున షాకింగ్ కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.వేవ్స్ సమ్మిట్ 2025లో పాల్గొన్న నాగార్జున మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులకు 'పుష్పరాజ్', 'రాకీ భాయ్' లాంటి పాత్రలు కొత్తగా అనిపించకపోవచ్చని



అన్నారు. కానీ బాలీవుడ్ ప్రేక్షకులకు అవి సరికొత్త అనుభవం అన్నారు. అలాంటి పాత్రలు చూసినప్పుడు వారు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. కథను నిజాయితీగా చెప్పినప్పుడు అది ఎక్కడైనా వర్కౌట్ అవుతుంది. బాహుబలి ఇందుకు అద్భుత ఉదా హరణ అని తెలిపారు. కేవలం హీరోల ఎలివేషనే కాదు బలమైన కథలతోనే ఆయా చిత్రాలు విజయాలు సాధించాయని చెప్పుకొచ్చారు. నాగార్జునతో పాటు అమీర్ ఖాన్, కరీనా కపూర్, విజయ్ దేవరకొండ సహా పలువురు నటీనటులు ఈ వేడుకకు హాజరయ్యారు.ఇక ఇప్పటికే పుష్ప-3 ర్యాంపేజ్ కూడా రాబోతున్నట్లు ప్రకటించింది చిత్ర యూనిట్. ఈ విషయంపై దర్శకుడు సుకుమార్, హీరో అల్లు అర్జున్ మాత్రం పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వలేదు. కానీ బన్నీ ఫ్యాన్స్ మాత్రం పుష్ప-3 షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందా.. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా చేస్తున్నారు.

## పహల్గాం దాడి తన వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ క్లారిటీ

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల జరిగిన 'రెట్రో' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ క్లారిటీ ఇచ్చారు. ఎవరినీ బాధ పెట్టడం తన ఉద్దేశం కాదన్నారు. మనమంతా ఐక్యంగా ఉండాలని చెప్పారు.'నేను 'రెట్రో' ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కొందరి మనోభావాలను దెబ్బతీసినట్లు నా దృష్టికి వచ్చింది. దీనిపై క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. ఏ వర్గాన్నీ, ఏ తెగనూ బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు. వారిని నేను ఎంతో గౌరవిస్తాను. భారతదేశంలోని ప్రజలంతా ఒక్కటేనని భావిస్తాను. మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి. ఐక్యంగా నిలబడాలి' అని విజయ్ దేవరకొండ అన్నారు.ఇంకా, 'నేను ఏ సమూహంపైనా ఉద్దేశపూర్వకంగా ఎప్పుడూ వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబసభ్యులు, నా సోదరులే అని అనుకుంటాను. నేను చేసిన వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నాను. శాంతి గురించి మాట్లాడటమే నా ఏకక లక్ష్యం' అని విజయ్ దేవరకొండ తన ప్రకటనలో స్పష్టం చేశారు.చారిత్రక, నిఘంటు దృష్టి కోణంలోనే నేను ఆ పదాన్ని ఉపయో గించాను. వందల ఏళ్ల కిందట సమాజం, ప్రజలు



గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండే వాళ్లని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవి. అంతేకానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్స్‌ని ఉద్దేశించి నేను వ్యాఖ్యలు చేయలేదు. బ్రిటీష్ వారు భారతదేశాన్ని పాలించడం మొదలుపెట్టిన తర్వాత ఇలా వర్గీకరణ అనేది జరిగింది. అలా జరిగి కనీసం 100 సంవత్సరాలు కూడా పూర్తి కాలేదని విజయ్ దేవరకొండ పేర్కొన్నారు.విజయ్ దేవరకొండ రెట్రో ప్రీరిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిపై మండిపడ్డారు. ఉగ్రవాదులకు బ్రెయిన్ ఉండదని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే వందల ఏళ్ల క్రితం ట్రైబ్స్ కొట్టుకున్నట్లు అంటూ దాడినుద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే, గిరిజనులను విజయ్ అవమానించారంటూ తెలంగాణ ట్రైబల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది కిషన్ రాజ్ చౌహాన్, ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తెలుగు హీరోలకి ముస్లీం పాత్రలు ఎందుకు రాయరు యంగ్ హీరో



తెలుగు చిత్ర పరిశ్రమలో విభిన్న పాత్రల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు 'కమల్ కామరాజు'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన గోదావరి సినిమాలో ఒక పాత్రలో కనిపించాడు కమల్. ఆ తర్వాత ఆవకాయ్ బిర్యానీ సినిమాలో హీరోగా నటించి.. పలు సినిమాల్లో ముఖ్యపాత్రలు పోషించారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటించిన 'అర్జున్ రెడ్డి' చిత్రంలో కూడా మంచి నటనతో మెప్పించాడు. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్న ఈయన.. రీసెంట్ గానే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ టాలీవుడ్ లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ముస్లిం పాత్రలు ఎందుకు రాయరు..?శేఖర్ కమ్ముల కి అనీష్ కురివిల్లి మంచి ఫ్రెండ్, అనీష్ కూడా దర్శకుడుగా ఆవకాయ్ బిర్యానీ అనే సినిమాను చేశాడు. ఈ సినిమాలో కమల్ హీరోగా నటించిన. దీంట్లో కమల్ ముస్లిం వ్యక్తి. ఒక డిగ్రీ ఫెయిల్ అయిన కుర్రోడు ఆటో నడుపుకుంటూ తన డిగ్రీ కోసం కష్టపడుతూ ఉంటాడు. అంతేకాకుండా ఊరు బాగుండాలి అభివృద్ధి జరగాలి అని కోరుకుంటాడు. ఈ సినిమాలో బిందు మాధవి హీరోయిన్ గా నటించింది. ఒక ఈ సినిమా మినహాయిస్తే తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో అసలు హీరోలకు ముస్లిం పాత్రలు ఎందుకు రాయరు అని రీసెంట్ గా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నలు లేవనెత్తాడు కమల్ కామరాజు.కమల్ కామరాజు ఏమన్నారంటే.. తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోలకు ముస్లిం పేర్లు పెట్టరని వ్యాఖ్యానించారు. ఎందుకు ముస్లిం పేర్లు హీరోలకు పెట్టడం లేదని ప్రశ్నించారు. తమిళ, మళయాలం భాషలలో హీరోలకు ముస్లింల పేర్లు పెడతారని.. ఒక్క తెలుగులోనే రామో.. గీమో అని పెడతారని చెప్పుకొచ్చారు. ఎందుకంటే మన అవగాహన శక్తి అంతే ఉందని ఘాటుగా రెస్పాండ్ అయ్యారు. వీళ్ల అవగాహన శక్తి ఎంత ఉందో.. అంతలోనే సినిమా తీసేస్తారని తెలిపారు. ఒక డబ్బాలో రాళ్లు వేసి.. ఊపుతూ సౌండ్ వస్తుంది కదా అని ఊపుతూనే ఉంటారు. లేదు వేరే డబ్బాలో వేస్తే.. వేరే సౌండ్ వస్తుంది కదా.. అలా ట్రై చేద్దాం అంటే.. ఇక్కడ సౌండ్ వస్తుంది కదా అని అదే డబ్బాలో రాళ్లు వేసి కొడుతూనే ఉంటారని ఉదాహరించారు. హీరోలకు ముస్లింల పేర్లు పెట్టరు కానీ.. సైడ్ క్యారెక్టర్స్‌కి పెడుతుంటారని అన్నారు. తెలుగులో ఎందుకు పెట్టడం లేదంటే ఇక్కడ మాత్రమే రైటర్స్ ఓ వర్గానికి సంబంధించిన వారు ఉన్నారని చెప్పారు. దీంతో ఆయన చేసిన కామెంట్స్ హాట్ డిస్కషన్ కి తెర లేపాయి.సినిమాల్లోకి ఎంట్రీ.. స్వతహా గానే ఇంటీరియర్ డిజైనర్ చెప్పారు.

## థియేటర్లలో ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోని తెలుగు స్టార్ హీరో సినిమా




సినిమా తీస్తున్నామంటే 24 విభాగాలపై దర్శకుడికి పూర్తి అవగాహన ఉండాలి. ప్రతి సన్నివేశాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. మనల్ని నమ్మి నిర్మాత డబ్బులు పెట్టుబడిగా పెడుతున్నాడంటే అతను దేవుడితో సమానం. అతనికి రూపాయికి మరో రూపాయిని లాభంగా తీసుకు రావడానికి కష్టపడాలి. డబ్బు మనదికాదులే సినిమా ఎలా తీసినా చెల్లుబాటవుతుందనుకుంటే అంతకుమించిన తప్పిదం మరొకటి ఉండదు. సినిమాను కూడా ఎలా పడితే అలా తీస్తామంటే కెరీర్ కూడా లేకుండా పోతుంది. ఇటువంటి సంఘటనలు తెలుగు సినీ పరిశ్రమలో తరుచుగా చోటుచేసుకుంటూనే ఉంటాయి. తాజాగా ఇటీవల విడుదలైన రెండు సినిమాలు కూడా కనీసం ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోకుండా ఘోరమైన ఫ్లాప్ ను మూటకట్టుకున్నాయి.అంచనాలు భారీగా ఉండేవికానీ..విజయ్ దేవరకొండ - మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఫ్యామిలీస్టార్ సినిమాను వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానరుపై దిల్ రాజు నిర్మించారు. పరశురామ్ దర్శకుడు. గీతగోవిందం తర్వాత పరశురామ్ - విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో సినిమా కాబట్టి అంచనాలు భారీగా ఉండేవి. విడుదలైన తర్వాత సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఈ సినిమా ఐదోరోజు థియేటర్లలో ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోలేదు. దీనికి దర్శకుడే పూర్తి బాధ్యత వహించాలి. కథ చెప్పేటప్పుడు ఒకటి.. చెప్పిన తర్వాత మరోలా ప్రమాదంలో పడుతుంది.

## ఆమె రాకతో మా ఇంట్లో కొత్త కళ వచ్చింది



నటి శ్రీలీల ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ పాప ఫొటో ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే. చిన్న పిల్లతో ఉన్న ఫొటో పెట్టి 'మా కుటుంబంలోకి కొత్త వ్యక్తి వచ్చేసింది' అని క్యాప్షన్ పెట్టారు. ఇప్పటికే శ్రీలీల ఇద్దరు దివ్యాంగులను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సోషల్ మీడియాలో మరోపాప ఫొటో చూసేసరికి అంతా మరో పాపను దత్తత తీసుకొందా? లేక ఎవరీ పాప అంటూ సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. అయితే తాజాగా ఆ పాప ఎవరో చెబుతూ శ్రీలీల మరో ఫొటో పోస్ట్ చేశారు. ఆమె తన సోదరి కుమార్తె అని చెప్పారు " సోదరి కుమార్తె మా ఇంటికి కొత్త కళ తీసుకొచ్చింది. ముఖ్యంగా పిన్నిలో మరింత జోష్ నింపింది" అని పేర్కొన్నారు.వరుస చిత్రాలతో బిజీగా ఉంది శ్రీలీల. మరో పక్క డాక్టర్ చదువుతోంది. టాలీవుడ్‌లో వరుస సినిమాలతో అలరిస్తోన్న శ్రీలీల బాలీవుడ్‌లోనూ అవకాశం అందుకుంది. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ ఏడాది దీపావళికి ముందుకు రానుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న 'పెద్ది'లో శ్రీలీల ఓ ప్రత్యేక గీతంలో కనిపించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## వెంకీతో మరో సినిమాకు శ్రీకారం..



హిట్ 1, హిట్ 2 సినిమాలతో సక్సెస్‌ఫుల్ జర్నీ కొనసాగిస్తున్నారు దర్శకుడు శైలేష్ కొలను ఇప్పుడు 'హిట్ 3'తో మరో హిట్ తన ఖాతాలో వేసుకొన్నాడు. అయితే మధ్యలో వెంకటేశ్‌తో చేసిన 'సైంధవ్' డిజాస్టర్ అయింది. వెంకటేష్‌కి 75వ సినిమా ఇది. ఈ సినిమా పరాజయం శైలేష్ పరుగులకు బ్రేక్ వేసింది. అయితే.. త్వరలోనే వెంకీతో మరో సినిమా చేస్తానని, ఎలాగైనా హిట్ కొడతానని నమ్మకంతో చెబుతున్నాడీ దర్శకుడు. 'శైంధవ్' ఫ్లాప్ తర్వాత వెంకటేష్ తనకు మానసికంగా అండగా నిలిచారని, ఇద్దరి మధ్య బాండింగ్ పెరిగిందని, మెంటర్‌గా మారారని చెప్పారు.ప్రతీ విషయంలోనూ వెన్నుదన్నుగా నిలిచారని అలాంటి హీరోకి హిట్ ఇవ్వలేకపోయానన్న బాధ బాగా ఉందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శైలేష్. అందుకే వెంకీతో ఓ సినిమా తీసి హిట్ కొట్టి పాత లెక్క తీర్చుకుంటానని అంటున్నారు. తాజాగా హిట్ -3 సక్సెస్‌గా ఆడుతోంది. దీంతో వెంకటేష్ నుంచి పిలుపు రావచ్చని ఆశిస్తున్నాడు దర్శకుడు. శైలేష్ వరుసగా యాక్షన్ థ్రిల్లర్లు, ఇన్వెస్టిగేషన్ డ్రామాలే తీస్తున్నాడు. ప్రస్తుతం ఆ జానర్‌కు కాస్త బ్రేక్ ఇవ్వాలనుకొంటున్నాడట. ఆయన రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఓ కథని సిద్ధం చేయాలనుకొంటున్నారట. వినోదాత్మక చిత్రాలంటే వెంకటేశ్ గుర్తొస్తారు. అందుకే వెంకీ కోసం కామెడీ టచ్ ఉన్న కథని రాసుకొంటే కాంబో సెట్ అయినట్లు అవుతుంది.

## అప్పుడే ఓటీటీకి.. అజిత్ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ ఎందులో.. ఎప్పటి నుంచంటే ఇప్పుడైనా చూస్తారా




గత నెలలో థియేటర్లలోకి వచ్చి తెలుగు ప్రేక్షకులను తీవ్రంగా నిరాశ పర్చిన చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రానికి విశాల్‌కు మార్క్ అంటోని వంటి బ్లాక్ బస్టర్ అందించిన అధిక్ రవిచంద్రన్ దర్వకత్వం వహించగా ప్రముఖ తెలుగు అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. త్రిష కథానాయికగా నటించింది. తెలుగు కమెడియన్ సునీల్, మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాశ్ వారియర్ కీలక పాత్రలు చేశారు. ఏప్రిల్ 10న ప్రపపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం తమిళ నాట బంపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ కి వచ్చేందుకు రెడీ అయింది.కథ విషయానికి వస్తే.. పెద్ద అండర్ వరల్డ్ డాన్ అయిన ఎ.కె. ఫ్యామిలీ కోసం కొన్ని నేరాలపై అరెస్ట్ అయి చాలా కాలంగా జైల్లో ఉంటాడు. భార్య ఆ విషయాలేవి కుమారుడు విహాన్‌కు తెలియకుండా దాచి పెడుతుంది. ఓ రోజు విహాన్ తండ్రిని చూడాల్సిందే అని బలవంతం చేయడంతో జైల్లో ఉన్న ఏకే కుటుంబాన్ని కలవడం కోసం బయట ఇ ప్రపంచంలో అడుగు పెడతాడు. ఇదే అదునుగా భావించిన ఇతర గ్యాంగులు అప్రమత్తమై ఏకే ఫ్యామిలీని టార్గెట్ చేయగా ఏకే కుమారుడు విహాన్ వాల్లుకు చిక్కుతాడు. ఈ నేపథ్యంలో ఏకే అవతలి గ్యాంగ్స్ నుంచి కుమారుడిని, ఫ్యామిఈని ఎలా రక్షించుకున్నాడు, నాత కక్షలు ఎలా తీర్చుకున్నాడనే కత కథనాలతో ఈ సినిమా సాగుతుంది.